జిల్లా కోర్టులో వసతులు కల్పించేలా చర్యలు

మొక్క నాటుతున్న హైకోర్టు జడ్జి అనిల్‌కుమార్

జనగామ, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ) : జనగామలోని జిల్లా కోర్టులో వసతుల కల్పనపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హైకోర్టు పరిపాలన జడ్జి జే అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కోర్టును సందర్శించిన ఆయనకు జిల్లా జడ్జి డీ రవీంద్ర శర్మ, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు భవనంలో పలు సమస్యలను న్యాయవాదులు ఆయన దృష్టికి తెచ్చారు. కోర్టు భవనం ప్రధాన రహదారిపై ఉండడంతో న్యాయవాదులు, కక్షిదారులు టిఫిన్, భోజనం సహా జిరాక్స్‌ల కోసం రోడ్డు దాటి వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటన్నింటిని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేయాలని హైకోర్టు జడ్జికి వివరించారు. మహిళా బార్ అసోసియేషన్ హాల్ సరిపోవడంలేదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తే ఇబ్బందులు ఉండవని తెలిపారు. కోర్టు ఆవరణలో క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు హైకోర్ట్ జడ్జి సూచించగా ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. కొత్తగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో కోర్టు ఏర్పాటు చేయడం వల్ల పాలకుర్తి, కొడకండ్ల ప్రాంతాల కేసులు జనగామకు రావడంలేదని, ఎన్నోఏళ్లుగా ఆ ప్రాంత వాసులతో తమకు అనుబంధం ఉన్న దృష్ట్యా ఆ రెండు మండలాల కేసులు జనగామకు కేటాయించాలని బార్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అనంతరం కోర్టు ఆవరణలో హైకోర్ట్ జడ్జి, జిల్లా జడ్జి, ఇతర జడ్జిలు, న్యాయవాదులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపీరాం, తహసీల్దార్ హుస్సేన్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్ యాదవ్, జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు శ్రీరాం శ్రీనివాస్, జాన్‌రెడ్డి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ కోర్టులో రెగ్యులర్ జడ్జిని నియమించాలి

స్టేషన్ ఘన్‌పూర్ : స్టేషన్‌ఘన్‌పూర్‌లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు రెగ్యులర్ జడ్జిని నియమించాలని బార్ అసోసియేషన్ బాధ్యులు కోరారు. శనివారం హైకోర్టు జడ్జి అనిల్‌కుమార్ ఇక్కడికి రాగా బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేశ్ ఆధ్వర్యంలో లాయర్లు తమ సమస్యలను వివరించారు. కక్షి దారులకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, వాచ్‌మెన్‌ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, సీఐ వేణు, ఎస్సై వినయ్ కుమార్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మునిగాల రాఘవేందర్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్ల లో అక్రమాలపై విజిలెన్స్ విచారణ

జనగామ, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ) : నిబంధనలకు విరుద్ధంగా టెంపరరీ రిసీట్స్ (టీఆర్) జారీ చేయడం ద్వారా సీసీఐ పత్తి కొనుగోళ్లు జరిగి భారీగా అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై శనివారం జనగామ వ్యవసాయ మార్కెట్‌లో విజిలెన్స్ అధికారులు విచారణ జరిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు మార్కెట్ యార్డుల పరిధిలో జరిగిన పత్తి కొనుగోళ్లలో భారీ కుంభకోణం జరిగిందన్న ఆరోపణలపై ప్రాథమిక విచారణ జరిపిన మార్కెటింగ్ అధికారులు ఆయా మార్కెట్ కమిటీల కార్యదర్శులను ఫిబ్రవరి మాసంలో సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారంలో జనగామ యార్డు పరిధిలో కూడా అక్రమాలు జరిగాయని ఇక్కడ పనిచేసిన ప్రత్యేక శ్రేణి కార్యదర్శి (ఎఫ్ఏసీ) శ్రీనివాస్‌పై కూడా ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈ నేపథ్యంలో మార్కెట్ పరిధిలో 6లక్షల క్వింటాళ్ల పత్తిని సీసీఐ కొనుగోలు చేసిన వ్యవహారంలో ఏం జరిగిందో తెలుసుకునేందుకు వచ్చిన విజిలెన్స్ బృందం అధికారులు మార్కెటింగ్ డీఎం నరేంద్రతో సమావేశమై వివరాలను సేకరించినట్లు తెలుస్తున్నది. అక్రమాల వెనక మార్కెట్ అధికారులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కొందరు ప్రధాన సూత్రధారులుగా వ్యవహరించారని తెలుస్తుంది. పత్తి వేసిన రైతులను గుర్తించడంలో వ్యవసాయశాఖ నిర్లక్ష్యాన్ని కూడా విజిలెన్స్ అధికారులు తప్పుబట్టినట్లు సమాచారం. పత్తి పండించిన వేలాది మంది రైతుల పేర్లు ఆన్‌లైన్‌లో లేకపోవడం, ఇతర జిల్లాల రైతుల పేర్లపై అక్కడి టీఆర్‌లపై జిల్లాలో కొనుగోలు చేయడం, ఇక్కడి రైతుల పేర్లతో ఇతర జిల్లాల్లో పత్తి అమ్మకాలు జరిగినట్లు నిర్ధారించారని తెలుస్తుంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

టీచర్ ట్రైనింగ్ కోర్స్
jobs Apply Now!
★ గీజుబాయ్ వారి సమ్మర్ Pre-Primary Teacher Training Course(PPTTC) ప్లేవే మెథడ్, May 2 నుండి May 12 వరకు , 10 రోజుల శిక్షణ, ట్రైనింగ్‌కి హాజరై SETWIN Govt. సర్టిఫికెట్ & 100% ఉద్యోగ అవకాశం, 9989194693 HNK.
NTW-000

WANTED TEACHERS
★Wanted Male & Female Teachers for Nursery to 10th for all Subjects, Handsume Salary for Fluent English, V.P., PET, Warden, Cook, Watchman also Wanted Elohim School, Kommala. 7702026999, 9390112329.
NTW-000

TO-LET
★TO-LET For Office / Hostel / Commercial only KAVERI RESTAURENT BUILDING Ground floor &1st Floor beside SBI,Bheemaram Cont:9989928919.
NTW-17570

BRS T-SHIRTS
★వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే BRS సభకు మీ నాయకుడి & మీ ఫోటోతో ఉన్న T-SHIRTS మీరు కోరిన విధంగా ప్రింట్ చేసి ఇస్తాము. 7416385350.
NT-325302-All

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-000

PLOT FOR SALE
★వరంగల్ హైవే రఘునాథపల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

PLOT FOR SALE
★ గేటెడ్ కమ్యూనిటి ప్లాట్లు మచ్చాపూర్ బస్టాండు ప్రక్కన అతి తక్కువ ధరలలో అమ్మకమునకు కలవు. టెక్స్‌టైల్ పార్కుకు 10 ని॥ల జర్నీ. సెల్: 7702026999, 9390112329
NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నర్మెట : వెల్దండలోని ఐకేపీ కేంద్రంలో తడిసిన ధాన్యం

రఘునాథపల్లి : నేలరాలిన మామిడి కాయలు

జనగామరూరల్ : మరిగడిలో కూలిన స్తంభం

అకాల వర్షం.. అపార నష్టం

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- పలుచోట్ల నేలరాలిన మామిడి
- రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి

తరిగొప్పుల : రోడ్డుపై కూలిన చెట్లను తొలగిస్తున్న పోలీసులు

నర్మెట/బచ్చన్నపేట/రఘునాథపల్లి/ తరిగొప్పుల/ జనగామరూరల్, ఏప్రిల్ 19 : జిల్లాలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో పాటు వర్షం కురిసి కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. నర్మెట మండలం వెల్దండ, హన్మంతాపూర్, మచ్చుపహాడ్, అమ్మాపురం, గండిరామవరం, మల్కపేట కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంపు రాసుల్లో నీరు చేరింది. నర్మెట-తరిగొప్పుల రహదారికి ఇరువైపులా చెట్లు విరిగిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హన్మంతాపూర్‌లో విద్యుత్ వైర్లపై చెట్టు కూలిపోవడంతో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. గండిరామవరంలో ఓ ఇంటిపై చెట్టు కూలిపోయింది. కాసర్ల రాజు మూడు ట్రాక్టర్ డబ్బాల వడ్లను ఆరబోయగా వరదలో కొట్టుకుపోయాయి. మరోవైపు బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో మోస్తరు వర్షం కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనగోలు చేసి ఆదుకోవాలని వారు కోరారు. రఘునాథపల్లి మండలం సోమయ్యకుంటతండా, మాదారం, ఇబ్రహింపూర్, పత్తేషాపురం, లక్ష్మితండాలో కురిసిన వర్షంతో వరి పంట దెబ్బతింది. మామిడితోటల్లో కాయలు నేలరాలాయి. ఈదురుగాలులకు పలు గ్రామాల్లో ఇండ్లపై రేకులు లేచిపోయాయి. అధికారులు పరిశీలించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పలువురు కోరారు.

ఈదురు గాలులకు విరిగిన చెట్లు

తరిగొప్పుల మండల కేంద్రంలో ఈదురుగాలులకు రహదారిపై చెట్లు నేలకూలాయి. దీంతో స్థానిక ఎస్సై శ్రీదేవి జేబీసీ సాయంతో కూలిన చెట్లను తొలగించారు. సహాయక చర్యల్లో పంచాయితీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. జనగామ మండలం మరిగడి, వడ్లకొండ, పెంబర్తి, సిద్దెంకి, గానుగుపహాడ్, అడవికేశ్వాపూర్, ఎర్రగొల్లపహాడ్‌లో గాలి దుమారంతో వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. పలుచోట్ల పొలాల్లో వరి నేలవాలి వడ్లు రాలిపోయాయి. మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 19 : రైతులు కష్టపడి పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఐకేపీ ఏపీఎం కుమారస్వామి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ ఉమా రాణి, వీవో కస్తూరిబాయి, సెంటర్ ఇన్‌చార్జి భాగ్య అక్షి, మౌనిక, రమాదేవి, అఖిల పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

లింగాలఘనపురం, ఏప్రిల్ 19 : జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. సూర్యాపేట నుంచి పాత ఇనుప సామానును ఆటోలో తీసుకొస్తుండగా, జనగామ నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న తమిళనాడుకు చెందిన లారీ రెండు వైపుల నుంచి వస్తున్న రెండు ఆటోలను ఢీకొట్టింది. ఈ సంఘటనలో అనంతారానికి చెందిన వసీమ్‌తోపాటు పాత ఇనుప సామాను తీసుకొస్తున్న మరోవ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి కడియం రాజీనామా చేయాలి

మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ రవి, బీఆర్ఎస్ నేతలు

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 19 : కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరాడని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. కడియం కు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలువాలని సవాల్ విసిరారు. శనివారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటీసీ మారపాక రవితో పలువురు నాయకులు మాట్లాడారు. ఎంపీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా కడియం శ్రీహరిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గెలిపిస్తే నమ్మక ద్రోహం చేసి పదవీ వ్యామోహంతో కాంగ్రెస్‌లో చేరాడని విమర్శించారు. కాంగ్రెస్‌కు చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీశ్‌రెడ్డి తదితరులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. టీడీపీలో ఉన్న కడియం శ్రీహరి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేశారని, తెలంగాణలో టీడీపీ మూత పడ్డాక కడియంకు కేసీఆర్ రాజకీయ భిక్షపెట్టాడని వారు గుర్తు చేశారు. కేసీఆర్ ద్వారానే తనకు ఉప ముఖ్యమంత్రి పదవి వచ్చిందని, ఈ జన్మకు ఇది చాలని చెప్పిన కడియం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీ మారారని వారు విమర్శించారు. ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. ముప్పారం, నారాయణగిరిలో కడియం శ్రీహరి భూముల కబ్జాపై తాము చర్చకు సిద్ధమని చెప్పినా అతను స్పందించడం లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కడియం కాంగ్రెస్‌లోకి వెళ్లడం సరైందే అయితే, జిల్లా అభివృద్ధి కోసం తన కూతురు ఎంపీ కావ్యను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలోకి పంపాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు సురేశ్ కుమార్, కర్ర సోమిరెడ్డి, గబ్బెట బుచ్చయ్య, జఫర్‌గఢ్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నాయకులు జయపాల్ రెడ్డి, ఆకుల కుమార్, రాజిరెడ్డి, చందర్ రెడ్డి, కనకం గణేశ్, ప్రభుధాస్, గాదె రాజు, కమలేష్, హీరాసింగ్, గట్టు పావని, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నేత కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

కుందారంలో మాట్లాడుతున్న రాజయ్య

లింగాలఘనపురం, ఏప్రిల్ 19 : ఉద్యమ నేత కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శనివారం మండలం లోని కుందారంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే ఎక్కడాలేని విధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంలో దేవాదుల రిజర్వాయర్లను నిర్మించడంతో ఈ ప్రాంతంలోని వేలాది ఎకరాలకు గోదావరి జలాలతో సాగునీరు అందిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే సభకు మండలం నుంచి వేలాదిగా ప్రజలు తరలిరావాలని రాజయ్య కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, నాయకులు బైరు యాకన్న, ఉడుగుల భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు వేలాదిగా తరలి రావాలి

బచ్చన్నపేట : ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ, రజతోత్సవ సభకు జాతరలా తరలి రావాలని పార్టీ మండల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని చిన్నరామన్‌చర్ల తదితర గ్రామాల్లో ఇంటింటా వాల్‌పోస్టర్లు అంటించి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు నానా పాట్లు పడుతున్నారని వారు వివరించారు. అందుకే ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరం రాము, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, నాయకులు దీకొండ వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ జ్యోతి, గ్రామాల ఇన్‌చార్జిలు కృష్ణమూర్తి, రమేశ్, మేగ్య, మహేష్, దేశగాని సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

సభకు వేలాదిగా తరలివెళ్లాలి

కొడకండ్ల : ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నేత సిందె రామోజీ కోరారు. ఈ నెల 21న పాలకుర్తిలో జరిగే మెగాజాబ్ మేళాకు నిరుద్యోగులు తరలివెళ్లాని సూచించారు. శనివారం మండలంలోని లక్ష్మక్కపెల్లి, పెద్దబాయి తండ, రామన్న గూడెం, మొర్రాయి, గిర్నీ తండ, మైదం చెరువు తండ, సీఎం తండాలో రజతోత్సవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరం రాము, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, నాయకులు దీకొండ వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ జ్యోతి, గ్రామాల ఇన్‌చార్జిలు కృష్ణమూర్తి, రమేశ్, మేగ్య, మహేష్, దేశగాని సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు తరలిరావాలి

చిల్పూరు, ఏప్రిల్ 19 : ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని పార్టీ మండల ఇన్‌చార్జి మాలోత్ రమేశ్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలో క్లస్టర్-3 ఇన్‌చార్జి జనగామ యాదగిరి, బత్తుల రాజన్‌బాబు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. చిల్పూరు ఇన్‌చార్జి ముత్యాల బాలనరసయ్య, యూత్ అధ్యక్షుడు శివగామి అంజయ్య, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ గిరిధర్, సర్పంచ్‌ల ఫోరం చేర్యాల మండల మాజీ అధ్యక్షుడు ఎల్లయ్య మాట్లాడారు. శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి, చిల్పూరు, చిన్నపెండ్యాల, గ్రామాల్లో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. రజతోత్సవ సభకు వేలాదిగా ప్రజలను తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగామ యాదగిరి, తాళ్లపల్లి జగన్నాథం, చిల్పూరు మండల యూత్ అధ్యక్షుడు నారగోని రవి చంద్ర, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నారగోని రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రవీణ్‌కుమార్, చిల్పూరు మండల బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నలిమెల రజిత పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్

లింగాలఘనపురం, ఏప్రిల్ 19 : మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ ఏదునూరి కృష్ణ తన నిజాయితీని చాటుకుని ఆదర్శంగా నిలిచాడు. వివరాల్లోకి వెళ్తే.. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రామోజీపేటకు చెందిన అనిల్ లింగాలఘనపురంలో శుక్రవారం జరిగిన వివాహ వేడకులకు వచ్చాడు. పెళ్లి వేడుకల్లో తన రూ.80 వేల విలువైన ఐఫోన్‌ను పోగొట్టు కున్నాడు. మసీదు సమీపంలో ఆ ఫోను ఏదునూరి కృష్ణకు లభించగా గ్రామ పెద్దలకు తెలిపాడు. దీనిపై విచారణ జరిపి సెల్‌ఫోన్ పోగొట్టుకున్న అనిల్‌ను పిలిపించి గ్రామపంచాయితీ ఆవరణలో కృష్ణతో ఇప్పించారు. నిజాయితీ చాటుకున్న కృష్ణను గ్రామస్తులు అభినందించారు.

దర్ధేపల్లిలో జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నేతలు పసునూరి నవీన్, శ్రీనివాస్‌రావు

ఉద్యోగ, ఉపాధి కల్పనే ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు లక్ష్యం

పాలకుర్తి/దేవరుప్పుల, ఏప్రిల్ 19: పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీలో బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం మండలంలోని దర్దేపల్లి, మల్లంపల్లి, వావిలాల, ముత్తారం, కొండాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి జాబ్ మేళాపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మెగాజాబ్ మేళాను పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 21వ తేదీన పాలకుర్తిలోని బృందావన్ గార్డెన్‌లో జాబ్‌మేళా ఉంటుందన్నారు. అతిథులుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ హాజరవుతారని చెప్పారు. జాబ్‌మేళాకు 100కు పైగా కంపెనీలు వస్తున్నాయన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లామా చదివి, 18 ఏళ్లు పైబడిన యువతీ యువకులు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, బానోత్ మహేందర్, లకావత్ సురేశ్, గర్వందుల మల్లేశ్, జోగు గోపీ, లకావత్ వెంకట్, కటారి పాపారావు, ఇమ్మడి ప్రకాశ్, తాడేం రవి, ఇంతల కృష్ణమూర్తి, ముస్కు నాగయ్య, గడ్డం హరికృష్ణ, కొల నారాయణ, పసుల వెంకట్, వెన్నమనేని మురళీధర్‌రావు, నల్లపు ఆశోక్, పోశాల వెంకన్న పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జాబ్‌మేళాకు నిరుద్యోగ యువత తరలివచ్చి ఉద్యోగ అవకాశాలు పొందాలని బీఆర్ఎస్ యూత్ దేవరుప్పుల మండల అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్ అన్నారు. దేవరుప్పులలో నిర్వహించిన సమావేశంలో యూత్ నాయకులు పానుగంటి కృష్ణ, ఓగు సుదర్శన్, ఉప్పుల సామ్రాట్, జోగు కిరణ్, గంగారపు అరుణ్, కారుపోతుల వేంకటేశ్, దేవరాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

తరిగొప్పుల, ఏప్రిల్ 19: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానమంత్రి స్కూల్‌ఫర్ రైజింగ్ ఇండియా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. హెచ్ఎం బానోత్ రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి జానకి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసఫ్ బేబి, పద్మ,అమర్‌నాథ్, నాగరాణి, శ్రీనివాస్, కవిత, చిరంజీవి, మహాలక్ష్మి, సుజిత, అనూష,అనిత పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ -2025లో షైన్ ప్రభంజనం

జీ వికాస్ సీహెచ్ శ్రీతన్ పీ శ్రీమహేశ్

హనుమకొండ, ఏప్రిల్ 19 : జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో 98.67 పర్సెంటేజీ సాధించడంతో పాటు కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు వచ్చాయని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, పీ రాజేంద్రకుమార్, మూగుల రమేశ్ సంయుక్తంగా తెలిపారు. మంగళవారం విడుదల చేసిన జేఈఈ ఫలితాల్లో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులను సైతం ఆణిముత్యాలుగా తయారు చేశామని తెలిపారు. జాతీయ స్థాయిలో పర్సెంటేజీ సాధించిన పీ శ్రీమహేష్ (98.67పర్సంటేజీ), జీ వికాస్ (98.59), సీహెచ్ శ్రీతన్ (96.04)ను అభినందించారు. వీరితో పాటు 29 మంది విద్యార్థులు 90శాతం పర్సంటేజీకి పైగా ఫలితాలు సాధించారని చైర్మన్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడంతో ఈ విజయాలు సాధించారన్నారు. కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐఐటి కో ఆర్డినేటర్ రమేశ్ యాదవ్, కళాశాలల ప్రిన్సిపాళ్లు మారబోయిన రాజు గౌడ్, శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

విజయకేతనం చూపిస్తున్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

జేఈఈ ఫలితాల్లో రెజోనెన్స్ విజయకేతనం

హనుమకొండ, ఏప్రిల్ 19